www.vishalabharati.com
epaper:vishalabharati.com
ఆదివారం, హైదరాబాద్
10 సెప్టెంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



### గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రత
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్
- భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీతో మీటింగ్

3



### దగాకోరు ఎమ్మెల్యేకు బుద్ధిచెప్పండి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
- 200 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

4



### 19.40 ఫీట్ల పుస్తకంతో గిన్నిస్ వరల్డ్ రికార్డు

ఈఎస్ఎన్ పబ్లికేషన్స్ లండన్ స్కూల్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ సంయుక్తంగా డాక్టర్ ఎండీ జావీద్ 19.40 ఫీట్ల ఎత్తు, 10100 పేజీలతో ప్రచురించిన పుస్తకానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కింది.

5




# పారదర్శకతతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు

## కాలుష్య కారక పరిశ్రమలపై కఠిన చర్యలు

### 21 జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు(జిన్నారం)-విశాలభారతి:** ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను పూర్తి పారదర్శకతతో అమలు చేస్తున్నామని, ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శనివారం ఎంపీపీ రవీందర్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇటీవల దళిత బంధు, మైనార్టీ బందు, బీసీ బందు గృహలక్ష్మి లాంటి

..మిగతా 2 లో



### పీఆర్ఎల్ఐ నిర్మాణంలో అవినీతి జరిగింది

- తప్పు చేయకుంటే భయం ఎందుకు.?
- పీఆర్ఎల్ఐను సందర్శించేందుకు వెళ్తుంటే అడ్డుకుంటున్నారు.
- టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్.

3



### 'మహేశ్వరం' ను పాతబస్తీ చేసేందుకు కుట్ర



## ముషీరాబాద్ బిజెపి టికెట్ కోసం గానుగపాటి సూర్యనారాయణ శర్మ దరఖాస్తు

**హైదరాబాద్,విశాలభారతి:** ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి టికెట్ తనకు కేటాయించాలని బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గానుగపాటి సూర్యనారాయణ శర్మ దరఖాస్తు చేసుకున్నారు. శనివారం అడిక్మెట్ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాంనగర్ చౌరస్తాలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి నాంపల్లిలోని బిజెపి స్టేట్ కార్యాలయం వరకు మద్ద తుదారులతో కలిసి ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అసెంబ్లీ అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ కమిటీ సభ్యులైన రంగారెడ్డి, సుభాష్ చందర్జి శర్మ దరఖాస్తును అందజేశారు.

..మిగతా 2 లో

## ఇద్దరు ముద్దు.. ట్రిపుల్ వద్దు

- ఇద్దరి కోసమే మోటార్ సైకిల్ డిజైన్
- ట్రిపుల్ రైడింగ్ తో ప్రాణాలకే ముప్పు
- మైనర్లు,యువత అత్యుత్సాహంతో తల్లిదండ్రులకు ఇక్కట్లు
- ట్రిపుల్ రైడింగ్ తో దొరికితే నేరుగా కోర్టుకే
- ట్రాఫిక్ పోలీస్ అధికారులు



4



# పీఆర్ఎల్ఐ నిర్మాణంలో అవినీతి జరిగింది

- తప్పు చేయకుంటే భయం ఎందుకు.?
- పీఆర్ఎల్ఐను సందర్శించేందుకు వెళ్తుంటే అడ్డుకుంటున్నారు.
- టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్.



**షాద్ నగర్ ,విశాలభారతి:** పీఆర్ఎల్ఐ (పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం) సందర్శించడానికి వెళ్తున్నామని ధర్నాకో,రాస్తా రోకో చేయడానికో వెళ్లట్లేదని దీనికి ప్రభుత్వం భయపడి పోలీసుల చేత తమను అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని, ప్రభుత్వం తప్పు చేయకుంటే భయం ఎందుకని? టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ప్రశ్నించారు. శనివారం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వీర్లపల్లి శంకర్ మహబూబ్ నగర్ నుండి పీఆర్ఎల్ఐను సందర్శించేందుకు వెళ్తుంటే పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావులు మీడియాతో మాట్లాడుతూ.. పీఆర్ఎల్ఐ పూర్తి చేశామని సీఎం కేసీఆర్,మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పారని,అయితే ఇది అవాస్తవం అన్నారు. అది పూర్తి కాలేదని అందులో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ఇప్పటికీ ఖర్చు చేసింది కేవలం 26 వేల కోట్ల రూపాయలని చెప్పుకొచ్చారు. ఇక పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నీటిని పొలాలకు వదులుతున్నామని చెప్పడం బోగస్ అన్నారు. 12 లక్షల ఎకరాలకు నీరందాలంటే 60 70 వేల కోట్ల ఖర్చు అవుతుందన్నారు. మరి మీరు ఇంకా టెండర్లు పిలవలేదని,కాల్వలకు భూ సేకరణ జరగలేదని, పనులకు ప్లాన్ లేదు. నీళ్ళు ఎట్లా వస్తాయని ప్రశ్నించారు. ఇంకా కేఎల్ఐలోనే లక్షా నలభై నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు రావాల్సి ఉందని లెక్కలే చెబుతున్నాయన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు 90 టీఎంసీల నీటికి కేంద్రం నుంచి అనుమతులు తేలేదన్నారు. మరి ఇది ప్రజలను మభ్య పెట్టేందుకు మాత్రమే అని చెప్పుకొచ్చారు.

వట్టెం నుంచి లక్ష ఎకరాలకు సాగు నీటికోసం ఇప్పుడు టెండర్లు పిలిచారన్నారు. ఆంధ్రా ప్రాంత కాంట్రాక్టర్ల లబ్ధి కోసం ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పంపుల కోసం రూ.2,400 కోట్లు ప్రైవేటు కాంట్రాక్టర్లకు ఇస్తే.. బీహెచ్ఈఎల్ ఇదే పంపులను కేవలం రూ.800 కోట్లకు ఇస్తున్నారన్నారు. అంటే కేవలం పంపులు మోటార్ల వల్లనే రూ1600 కోట్ల అవినీతి జరిగిందన్నారు. దీన్ని నిరుపిస్తానని లేదంటే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. జూపల్లి మాట్లాడుతూ ఆరు సార్లు పోటీ చేసినా.. ఏనాడూ కాని పనులకు హామీ ఇవ్వలేదని.. కేవలం నీతివంతమైన పాలన ఇస్తానని చెప్పానన్నారు. ఇదంతా కేవలం కాంగ్రెస్ బహిరంగ సభ ప్రాముఖ్యతను తగ్గించే కుట్ర అని ఆరోపించారు. ఈ సారి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధపడ్డారని జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.

# ముషీరాబాద్ బిజెపి టికెట్ కోసం గానుగపాటి సూర్యనారాయణ శర్మ దరఖాస్తు

**మొదటిపేజీ తరువాయి..**

దాసరి మల్లేష్, ఆకుల విజయ లను కలసి బిజెపి పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని సూర్యనారాయణ

అనంతరం ఆయన మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గం నుండి గత అనేక పర్యాయాలుగా పోటీ చేస్తున్న డాక్టర్ కే లక్ష్మణ్ ఈసారి పోటీ చేయని పక్షంలో ఆ టికెట్ను తనకు కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. తాను 18వ ఏటనే విద్యార్థి దశలో ఏబీవీపీలో చురుకుగా పని చేశానని, సంఘ్ కార్యకలాపాలతో పాటు నేటి వరకు బిజెపి కార్యక్రమాల్లో పాల్గొన్నని చెప్పారు. పార్టీ ఆదేశాల మేరకు నియమ నిబంధనలు క్రమశిక్షణకు కట్టుబడి ఉంటున్నానని ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పిస్తే డాక్టర్ కే లక్ష్మణ్ ప్రోత్సాహంతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నరేష్, బాబు సుబ్రహ్మణ్యం, గౌరీ శంకర్, సాయి కృష్ణ యాదవ్, విన్ను, వెంకట్రాంరెడ్డి, ప్రసాద్ రఘు, శేష సాయి, దాస్, గోపాల్, శ్యామ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకతతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు






**పటాన్ చెరు(జిన్నారం)-విశాలభారతి:** ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను పూర్తి పారదర్శకతతో అమలు చేస్తున్నామని, ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శనివారం ఎంపీపీ రవీందర్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇటీవల దళిత బంధు, మైనార్టీ బందు, బీసీ బందు గృహలక్ష్మి లాంటి విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడమే లక్ష్యంగా వీటిని అమలు చేస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బిజెపి పార్టీలు అమలు చేయడం చేతకాక తెలంగాణలో విమర్శలు చేయడం వారి చిల్లర రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. జిన్నారం మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు, పరిశ్రమల సహకారంతో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు శరవేగంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా.. కాలుష్య కారక పరిశ్రమల పైన కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి సర్వసభ్య సమావేశంలో ఇందుకు సంబంధించిన నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా నిలుస్తూ, ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే జర్నలిస్టుల కోసం ఈ నెల 21న ఇళ్ల స్థలాలు అందజేయబోతున్నట్లు తెలిపారు. అనంతరం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఆరు లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

**అందూరుకు ఆర్టీసీ బస్సు సర్వీసులు..**

మండల పరిధిలోని అందూరు గ్రామం నుండి నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును ఎమ్మెల్యే జీఎంఆర్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రతిరోజు ఉదయం 08 గంటలకు అందూరు నుండి పటాన్ చెరు వరకు, తిరిగి సాయంత్రం 05 గంటలకు పటాన్చెరు నుండి అందూరు వరకు బస్సు సర్వీస్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.





ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయ కక్ష సాధింపుతోనే చంద్రబాబు అరెస్ట్



- షాద్ నగర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చల్లా వెంకటేశ్వర రెడ్డి
- షాద్ నగర్ చౌరస్తాలో సీఎం వైఎస్ జగన్ దిష్టిబొమ్మ దగ్ధం

**షాద్ నగర్,విశాలభారతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ రాజకీయ కక్ష సాధింపు చర్యతోనే ప్రాథమిక ఆధారాలు లేకుండా అర్ధరాత్రి చంద్రబాబును అరెస్ట్ చేశారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చల్లా వెంకటేశ్వర రెడ్డి ఆరోపించారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ శనివారం షాద్ నగర్ చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి వైయస్ జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి పట్ల పోలీసుల తీరు దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ తప్పుచేయని నాయకులను జైల్లో పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలను వైసీపీ ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందని ఎద్దేవా చేశారు. కనీసం తమ నాయకుడికి మద్దతు తెలిపేందుకు టీడీపీ నేతలను బయటకు రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలాఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.శాంతిభద్రతలను కాపాడాల్సింది పోలీసులు అని.. అసలు శాంతిభద్రతలకు, వైసీపీకి సంబంధం ఏంటని ప్రశ్నించారు. అసలు రాష్ట్రంలో అరాచకాలు జరుగుతుందే వైసీపీ వల్లేనని అన్నారు. అటు వైసీపీ నాయకుల అక్రమాలు, దౌర్జన్యాలను ప్రశ్నించడం తప్పా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో జిల్లెల బాల్ రెడ్డి, విట్యాల అంజయ్య, మర్రి రాజశేఖర్ రెడ్డి, కర్ణకోట రమేష్, గంధం ఆనంద్, ఎం.గణేష్ గౌడ్, కావలి నరసింహులు, కందూరి అంజయ్య గౌడ్, అప్పన్న గారి భాస్కర్ రెడ్డి, బాలనగర్ యాదయ్యగౌడ్, బి. హనుమంతు యాదవ్, బాల్ రాజ్, ఎం.రమేష్, కె.శ్రీను, గంటల శంకరయ్య, కుడుముల యాదయ్య, కృష్ణయ్య, సందు గారి భూపతిరెడ్డి, కమ్మదనం కుమార్, రంగంపల్లి వీరేష్ గౌడ్, ఎం .నర్సింలు, బి.నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి





- నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రత
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్
- భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీతో మీటింగ్

**విశాల భారతి, హైదరాబాద్:** ఈ నెల 18వ తేదీన ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ శ్రీ డిఎస్ చౌహాన్, ఐపీఎస్., భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో నెరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ గారు మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరిగేలా చూడాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని పోలీసు శాఖ కృషి చేస్తోందని, అందుకు ఉత్సవ కమిటీల నిర్వాహకులు కూడా సహకరించాలని తెలిపారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని, ఆ నిబంధనలను మండపం నిర్వహకులు, కమిటీలు పాటించాలని సూచించారు. గణేష్ మండపంలో రోజంతా వాలంటీర్లు తప్పనిసరిగా ఉండే విధంగా మరియు, భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేసేలా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతి భద్రతల సమస్య రానివ్వవద్దని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలు జరిగేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీరందరితో కలిసి సమన్వయం చేసుకుంటూ శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు. నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా చెరువులు, ఇతర నిమజ్జన నీటి కుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లను, బారికేడ్లను, మంచి నీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



# దగాకోరు ఎమ్మెల్యేకు బుద్ధిచెప్పండి

- కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జేపీఆర్
- 'వనస్థలి' ని అవస్థల ప్రాంతంగా మార్చిందని ఆగ్రహం
- వనస్థలిపురం డివిజన్‌లో మూడో రోజు సాగిన యాత్ర

**ఎల్బీనగర్, విశాల భారతి :** హామీలు నెరవేర్చని దగా కోరు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి సరైన బుద్ధి చెప్పి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని సమస్యలు పరిష్కరించుకుందామని కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వనస్థలిపురం డివిజన్ గుంటి జంగయ్య కాలనీలో యాత్ర ప్రారంభమైంది. ముందుగా జంగయ్య విగ్రహానికి పూలమాలలు వేసిన జేపీఆర్ కృష్ణా నగర్, శక్తి నగర్, వెంకటరమణ కాలనీ, శ్రీనివాసపురం కాలనీ, ప్రభుత్వ ఆస్పత్రి , రెడ్ ట్యాంక్ ఏరియా , ప్రశాంత్ నగర్, అభ్యుదయ నగర్, ఎఫ్ సీఐ కాలనీ మీదుగా జహంగీర్‌నగర్‌వరకు పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వనస్థలిపురంను 'అవస్థల వనస్థలి'గా మార్చారని ఆరోపించారు. వనస్థలిపురం హుడా ఓపెన్ ఆడిటోరియం మినీ రవీంద్ర భారతి గా మారుస్తానన్న ఎమ్మెల్యే హామీ నేటికీ నోచుకోకపోవడానికి కారణమేమిటన్నారు. వనస్థలిపురం ఏరియా ఆస్పత్రిలో అదనపు అంతస్తు నిర్మించి లిఫ్ట్ సౌకర్యం కల్పించి రోగులకు మెరుగైన సేవలందించాల్సింది పోయి, సరిపోను వైద్య సిబ్బంది లేకపోయినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అదేవిధంగా గుంటి జంగయ్య కాలనీలో డ్రైనేజీ సమస్యలు ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గుంటి జంగయ్య కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, మహిళా నాయకులు భాను, రాణి, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి

**మేడిపల్లి,విశాలభారతి:** ప్రజా శ్రేయస్సుకై నిరంతరం కృషి చేసే మనసున్న మహా నేత మంత్రి మల్లారెడ్డి అని కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి అన్నారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి జన్మదినం సందర్భంగా కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యల పరిష్కారంలో తక్షణమే చొరవచూపి పరిష్కరించి ప్రజానాయకుడిగా పేరుగాంచిన మల్లారెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మారింత సేవ చేయాలని అన్నారు.మంత్రి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దొంతిరి...మంత్రి మల్లారెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాని అన్నారు.



# 'మహేశ్వరం' ను పాతబస్తీ చేసేందుకు కుట్ర

- డబుల్ బెడ్ రూమ్స్ పేరుతో ఓ వర్గానికే ఇండ్లు
- గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో అందెల శ్రీరాములు
- ఆర్కేపురం మూడో రోజు తగ్గని ఆదరణ
- కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో 'ఇంటింటికీ బీజేపీ'



**మహేశ్వరం, విశాల భారతి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పథకాలను వివరిస్తూ మూడో రోజూ ఆర్కేపురం డివిజన్ లో బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు పాదయాత్ర కొనసాగించారు. శనివారం ఆర్కేపురం కాలనీ అధ్యక్షులు సహా డివిజన్ బీజేపీ, బీజేవైఎం సహా మహిళా మోర్చా నాయకురాళ్లు శ్రీరాములుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ... పేదలకు డబుల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తే బీజేపీ నాయకులను అరెస్ట్‌చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాతబస్తీ నుంచి ఓ వర్గాన్ని తీసుకొచ్చి స్థానికులను మంత్రి సబితమ్మ మోసం చేస్తున్నారని విమర్శించారు. భవిష్యత్ లో మహేశ్వరం నియోజకవర్గాన్ని పాతబస్తీ తరహాలో మార్చేందుకు ఎంఐఎం ఓవైసీతో కలిసి మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఓట్ల రాజకీయం చేస్తున్నారని శ్రీరాములు యాదవ్ ఆరోపించారు. 'గడప గడపకు బీజేపీ' కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధీరజ్ రెడ్డి, జిల్లా నాయకులు పిట్ట ఉపేందర్ రెడ్డి, కన్వీనర్ దేవేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ముంతా రాములు, వెంకట్ రెడ్డి, సుదర్శన్, వెంకటేశ్ సహా మహిళా మోర్చా నాయకురాళ్లు పాల్గొన్నారు.



# ఓయూ లో పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ సమ్మేళనం

**ఓయూ,విశాల భారతి:** ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో 1973లో పాసైన పూర్వ విద్యార్థులు శనివారం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో గోల్డెన్ జూబ్లీ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సమ్మేళనానికి ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి రవీందర్ యాదవ్, రిజిస్టర్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఓయూ సి ఈ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డాక్టర్ విజయకుమార్ హాజరై 1973 లో పూర్వ విద్యార్థుల బయోస్.. కాలేజీ రోజుల నుండి ఇప్పటివరకు వారి జ్ఞాపకాలకు సంబంధించిన సావనీర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. పూర్వ విద్యార్థులు రీయూనియన్ కు ప్రాణం పోయడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. పూర్వ విద్యార్థులు మళ్లీ ఉస్మానియా యూనివర్సిటీకి కనెక్ట్ అవ్వడానికి స్మృతులు చేసుకోవడానికి ప్రతిబింబించడానికి ఇది ఒక చక్కటి ముఖ్యమైన సందర్భమన్నారు. ఈ సమ్మేళనంలో పి ఎ శాస్త్రి, బుద్ధ ప్రకాష్, ఎస్ రాఘవాచారి, సుధీర్ బాబు, ఏవి రమణారావు, మహాత్మారావు, రాజగోపాలన్, సర్వేశ్వరరావు, సోమనాథం, వేణుగోపాల్, ప్రముఖ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓంకారేశ్వర ఆలయ ప్రథమ వార్షికోత్సవం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని శ్రీ ఓంకారేశ్వర శివాలయం,భక్త మార్కండేయ దేవాలయం ప్రథమ వార్షిక మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు,శ్రీధర్ రెడ్డి , ప్రభాకర్,విఠల్,అనంత రాములు,ఆంజనేయులు, సాంబశివుడు,సుదర్శన్, నర్సింహా,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

విశాలభారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
04
ఆదివారం,
10 సెప్టెంబర్ 2023
హైదరాబాద్

# ఇద్దరు ముద్దు.. ట్రిపుల్ వద్దు

- ఇద్దరి కోసమే మోటార్ సైకిల్ డిజైన్
- ట్రిపుల్ రైడింగ్ తో ప్రాణాలకే ముప్పు
- మైనర్లు,యువత అత్యుత్సాహంతో తల్లిదండ్రులకు ఇక్కట్లు
- ట్రిపుల్ రైడింగ్ తో దొరికితే నేరుగా కోర్టుకే
- ట్రాఫిక్ పోలీస్ అధికారులు



**శేరిలింగంపల్లి - విశాల భారతి :** మైనార్టీ కూడా తీరదు.. పైగా ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తూ ఉంటారు. ఇక అన్నీ తెలిసిన యువతీ యువకులు సైతం తక్కువేం కాదు. ట్రిపుల్ రైడింగ్ చేస్తూ ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు.ఒక్కోసారి మృత్యువాత కూడా పడుతుంటారు.జాలిగా ముగ్గురి కన్నా ఎక్కువ మంది బైక్ రైడింగ్ చేస్తూ తాము ప్రమాదాలు కొని తెచ్చుకోవడమే కాకుండా ఇతరులను సైతం ప్రమాదాల్లో నెట్టేస్తున్నారు.ముగ్గురు అంతకన్నా ఎక్కువ మంది బైక్పై కూర్చుని సరదాగా డ్రైవింగ్ చేసుకుంటూ,కబుర్లు చెప్పుకుంటూ,డ్రైవింగ్పై ధ్యాస లేకుండా,హాస్య లాడుతూ ప్రమాదాలకూ గురవుతున్న సంఘటనలు కోకొల్లలు.వారు డ్రైవింగ్ చేస్తూ పాదచారులు, ఇతర వాహనదారులను కూడా ప్రమాదాలకు గురి చేస్తున్నారు.ఈ మధ్య కాలంలో మహిళలు,యువతులు సైతం బైక్లపై ట్రిపుల్ రైడింగ్ చేస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. యువతులు అయితే తమను ట్రాఫిక్ పోలీసులు ఏమి పట్టించుకోరనే ధోరణిలో ట్రిపుల్ రైడింగ్ చేస్తున్నారు. అంతే కాకుండా మితిమీరిన వేగంతో వెళ్లి ప్రమాదాలకు గురై కన్నవారికి కడుపుకోత మిగులుస్తున్నారు. నెల క్రితం దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి పై యువకుడు అతి వేగంగా దూసుకొచ్చి డివైడర్ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.ఇలాంటి సంఘటనలు నగరంలో పదుల సంఖ్యలో జరుగుతున్నట్లు ప్రమాద గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

**లైసెన్స్ లేని వారికి బైక్ లు ఇవ్వోద్దు..**

బండి నడపాలని సరదా టీనేజర్లలో అధికంగా ఉంటుంది.మైనార్టీ తీరకుండానే స్కూల్ విద్యార్థులు బైక్ నడపడానికి తహతహలాడుతుంటారు.మైనర్లకు,డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి,బైక్లను అస్సలు ఇవ్వవద్దని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు. వారి సరదాగా తీర్చడం కోసం తల్లిదండ్రులు బైకులు ఇచ్చి వారిని ప్రమాదాల బారిన పడేయ వద్దంటున్నారు. కొందరు కుర్రకారు తల్లిదండ్రులకు తెలియకుండా బైక్లను డ్రైవ్ చేస్తుంటారు. అలాంటి వారిని బైక్లను ముట్టుకోకుండా కఠినంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు.లేని పక్షంలో వారు మైనారిటీ తీరకుండానే అత్యుత్సాహంతో డ్రైవింగ్ చేయడమే కాకుండా ముగ్గురు అంతకన్నా ఎక్కువ మంది కూర్చుంటూ ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు.

**ఇద్దరి కోసమే డిజైన్ చేసిన బైక్లు...**

మోటార్ సైకిళ్ళు కేవలం ఇద్దరు వ్యక్తులు కూర్చోవడానికి అనుకూలంగా ఉండేలా మాత్రమే డిజైన్ చేయబడ్డాయి అని పలువురు బైక్ డిజైనర్లు పేర్కొంటున్నారు. ఇద్దరు కూర్చుని డ్రైవింగ్ చేస్తూ ఉంటేనే వాహనం సాఫీగా సాగిపోతుంది. ఇద్దరు కూర్చుంటే కాళ్లు కరెక్ట్గా గేర్లు, బ్రేకు వద్ద ఉంటాయి. అదే ముగ్గురు కూర్చుంటే డ్రైవింగ్ చేసే వాళ్లు కాస్త ముందుకు జరిగి కూర్చోవాలి ఉంటుంది. ఇంకా నలుగురు అయితే డ్రైవింగ్ చేసే వ్యక్తి పూర్తిగా పెట్రోల్ ట్యాంక్ పై కూర్చొని బైక్ డ్రైవ్ చేయాల్సి వస్తుంది. ముగ్గురు నలుగురు కూర్చునే పరిస్థితుల్లో గేర్లు, బ్రేకు, కాళ్ళు సరిగా అందక,డ్రైవింగ్ కుదరక,ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఎక్కువగా ఉంటాయి.బైక్పై స్థలం సరిపోక ఎక్కువమంది కూర్చోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతాయి. ఇద్దరు కన్నా ఎక్కువ మంది కూర్చుంటే మాట్లాడుకోవడం, జోక్ లు వేసుకోవడం కూడా ఎక్కువై డ్రైవింగ్ పై ధ్యాస పెట్టలేక ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు.


## ట్రిపుల్ రైడింగ్ తో దొరికితే కోర్టుకే..



యువతతో పాటు ట్రిపుల్ రైడింగ్ లో ఎవరు దొరికినా కేసులు పెట్టి నేరుగా కోర్టుకు తీసుకు వెళుతున్నాం.దాంతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తున్నాం.ట్రిపుల్ రైడింగ్ లో దొరికిన వారితో పాటు, వారి తల్లిదండ్రులు కౌన్సిలింగ్ కూ రావాల్సి ఉంటుంది.దీంతో చాలా మంది యువకులు ట్రిపుల్ రైడింగ్ ను మానుకుంటున్నారు.రెండు మూడు సార్లు ట్రిపుల్ రైడింగ్ లో దొరికితే లైసెన్సు రద్దు తో పాటు కఠిన చర్యలు తీసుకుంటున్నాం.

బి.కిరణ్ కుమార్,సర్కిల్ ఇన్స్పెక్టర్ మియాపూర్ ట్రాఫిక్, పోలీస్ స్టేషన్.

## యువత బాధ్యతగా వ్యవహరించాలి..



ముగ్గురు కన్నా ఎక్కువ మంది డ్రైవింగ్ చేసే సమయంలో యువత బాధ్యతగా వ్యవహరించాలి. ఏదో సరదా కోసం ట్రిపుల్ రైడింగ్ చేస్తూ ఉంటారు.కానీ దానివల్ల ప్రమాదాల బారిన పడుతున్నామని ధ్యాస ఆ క్షణంలో ఉండదు. అంతేకాకుండా తమ డ్రైవింగ్పై కాన్ఫిడెంట్స్ తో బైక్ నడుపుతూ ఉంటారు. బైక్ పై వ్యక్తులు పెరిగే సరికి అది అదుపు తప్పి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి యువత ట్రిపుల్ రైడింగ్ మానుకోవాలి.

-సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆనంద్.

## తప్పని సరి అయితేనే..



ఒక తండ్రి తన ఇద్దరు పిల్లలను స్కూలు,కాలేజీలకు తీసుకెళ్లడానికి తప్పనిసరి పరిస్థితుల్లో ట్రిపుల్ రైడింగ్ చేస్తే అది పెద్దగా తప్పేమీ కాదు. కానీ ప్రమాదాల బారిన పడకుండా అతి జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తే బాగుంటుంది.కానీ సరదాగా ముగ్గురి కన్నా,ఎక్కువ మంది డ్రైవింగ్ చేయడం మాత్రం తప్పనిసరిగా అటువంటి వాటిని అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.రేసింగ్ పెట్టుకొని మరి ముగ్గురు కన్నా,ఎక్కువ మంది డ్రైవింగ్ చేస్తే అందరికీ ప్రమాదం.

-రంగాచారి రిటైర్డ్ ఉద్యోగి.




# కళ్యాణలక్ష్మితో పేదింటి బిడ్డ పెళ్ళికి భరోసా

### షాద్ నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్.

**షాద్ నగర్,విశాలభారతి:** కళ్యాణలక్ష్మిషాదీ ముబారక్ పథకాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి వారి తల్లిదండ్రులకు ఎంతో భరోసానిస్తున్నాడని ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ అన్నారు.శనివారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన 50మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మిషాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాలు అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ యాదవ్, తహసీల్దార్ అజంఅలీ, సర్పంచులు తలసాని వెంకట్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, నవీన్ కుమార్, ఆంజనేయులు, విష్ణువర్ధన్ రెడ్డి, కలమ్మ, జగన్ నాయక్, ఎంపీటీసీలు మల్లేష్ యాదవ్,నాగిళ్ళ యాదయ్య, నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, జమాల్ ఖాన్, యారం శేఖర్ రెడ్డి, పర్వత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, లక్ష్మయ్య, తిరుమల్ రెడ్డి శ్రీనివాస్, జగన్ రెడ్డి, పల్లాటి కృష్ణయ్య, తోట వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.

# తుక్కుగూడలో తీవ్ర ఉద్రిక్తత

### అందెల శ్రీరాములుపై పోలీసుల జులుం దాడి చేస్తూ శ్రీరాములును అరెస్ట్

**మహేశ్వరం, విశాల భారతి :** మరోపాతబస్తీ, మరో బార్కస్, మరో చంద్రాయణగుట్ట చేయాలని మంత్రి సబితమ్మ కుట్ర పన్నుతున్నారని అందెల శ్రీరాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం పేద లబ్ధిదారులకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్స్ ను వక్రమార్గంలో ఓ వర్గానికి కట్టబెడుతున్న అధికార పార్టీ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా తుక్కుగూడ చౌరస్తాలో నిరసన చేపట్టారు. అందెల శ్రీరాములు అరెస్టును అడ్డుకున్న యువకులను పోలీసులు తీవ్రంగా కొట్టారు. వందలాది మంది పోలీసులు శ్రీరాములు యాదవ్ చుట్టుముట్టి నిరంకుశ ధోరణితో బలవంతంగా అరెస్టు చేశారు. రాజకీయాలకు అతీతంగా బీఆర్ఎస్ నాయకులు ఆలోచించాలి. మీ రాజకీయ భవిష్యత్తును సమాధి చేసే కుట్రకు మంత్రి సబితా ఇంద్రా రెడ్డి పాల్పడుతున్నారని అందెల శ్రీరాములు ఆవేదన వ్యక్తం చేశారు.



# సీసీ రోడ్లు పనులు త్వరలో ప్రారంభిస్తాం

### రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్

**పటాన్ చెరువిశాలభారతి:** మంజూరైన సిసి రోడ్డు పనులను త్వరలో ప్రారంభిస్తామని రామచంద్రపురం కార్పొరేటర్ బురుగడ్డ పుష్ప నగేష్ అన్నారు. శనివారం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో బస్తి దర్శన్ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కాలనీలో వేసిన డ్రైనేజీ పైప్ లైన్ పనుల వల్ల రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని, సీసీ రోడ్ మంజూరు అయ్యిందని, పనులు త్వరలో ప్రారంభిస్తామని కార్పొరేటర్ తెలిపారు. కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, అప్పల భాస్కర్, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, రాజు, నారాయణ, ప్రీతీ గౌడ్, అర్చన, అంజి, పెద్ద ఎత్తున మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక భావంతో మానసిక ప్రశాంతత

**షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.**

**షాద్ నగర్ , విశాలభారతి:**సమాజంలో ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక భావంతో మెలగాలని, దానితో మనసుకు మానసిక ప్రశాంతత చేకూరుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన హోమం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా అంజయ్యయాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, తలకొండపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మ్యాక శ్రీనివాస్ రెడ్డి, శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎల్లమ్మతిరుపతయ్య, దేవుని పడకల్ సర్పంచ్ శ్రీశైలం, మండల కోఆప్షన్ సభ్యుడు ఎం.డి ఇమ్రాన్, నాయకులు వెంకట్ నారాయణ రెడ్డి, శ్రీశైలం గౌడ్, గట్ల రాజేందర్ రెడ్డి, అంజిరెడ్డి, సురేందర్ రెడ్డి, జమాల్ ఖాన్, పెద్ద ఎత్తున మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 19.40 ఫీట్ల పుస్తకంతో గిన్నిస్ వరల్డ్ రికార్డు

**ఘనత సాధించిన డాక్టర్ ఎండీ జావీద్**




**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :** ఈఎస్ఎన్ పబ్లికేషన్స్ లండన్ స్కూల్ అఫ్ స్కిల్ డెవలప్మెంట్ సంయుక్తంగా డాక్టర్ ఎండీ జావీద్ 19.40 ఫీట్ల ఎత్తు, 10100 పేజీలతో ప్రచురించిన పుస్తకానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. ఈ రికార్డు ప్రధాన కార్యక్రమం చెన్నైలోని హోటల్ తుర్యాలో జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా చెన్నై కమిషనర్ అఫ్ గ్రేటర్ చెన్నై డ్రీ జ్ రాధాకృష్ణన్ ఐఏఎస్ పాల్గొన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు మాత్రమే కాకుండా డాక్టర్ ఎండీ జావీద్ మరెన్నో మైలురాయిలు సాధించారు. ఇప్పటి వరకు పరిశోధన రంగంలో 11 అంతర్జాతీయ అవార్డులు ఉన్నాయి. ఖమ్మంకి చెందిన డాక్టర్ జావీద్ 60 కి పైగా ఇప్పటికీ రీసెర్చ్ ఆర్టికల్స్ రాశారు. ఇవి వివిధ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితం అయ్యాయి. అతర్జాతీయంగా మలేషియా, థాయ్ లాండ్, దుబాయ్, నేపాల్, ఇండోనేషియా వంటి దేశాల్లో తన సాంకేతిక ప్రసంగాలతో విద్యార్థులతో పాటు వివిధ కళాశాలలో పని చేస్తున్న ప్రొఫెస్సార్స్ కి ఆధునిక సాంకేతికతలు అయినా ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, రోబోటిక్స్, డీప్ లెర్నింగ్, ఇంటర్నెట్ అఫ్ థింగ్స్ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చి వారి నైపుణ్యాలను పెంచారు. ఎలక్ట్రానిక్స్ లో పరిశోధనలు చేస్తున్న ఈ యువ సైంటిస్ట్ 9 పేటెంట్స్ ను తన ఐడియాలతో తన జాబితాలో వేసుకున్నారు. అగ్రికల్చర్ హబ్ ని స్థాపించి రైతులకు టెక్నాలజీతో వ్యవసాయం ఎలా ముందుకు తీసుకు వెళ్లాలో అని శిక్షణ ఉచితంగా అందిస్తున్నారు. ఈ సంస్థ ఎలక్ట్రానిక్ యంత్రాలను రైతులకు ఉచితంగా అందజేసి పంట దిగుబడి ఎక్కువగా ఉండేలా చూసి వారికి ఉపయోగపడుతుంది. ఈ అగ్రికల్చర్ హబ్, మన రైతే రాజు వెల్ఫేర్ సొసైటీ కి అనుబంధ సంస్థగా ఉంది. ఇండిపెండెంట్ స్కాలర్, మోటివేషనల్ స్పీకర్, రైటర్ గా ఎన్నో సేవలను ఇంజనీరింగ్ విద్యార్థులకు అందిస్తున్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో చేస్తున్న సేవను, దాని ద్వారా ఆ యంత్రాలను రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నందుకు కాలిఫోర్నియా పబ్లిక్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను అందిచింది. ప్రస్తుతం డాక్టర్ ఎండీ జావీద్ మెడికల్ రంగంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ద్వారా ప్రాసెస్ చేసి ముందుగానే ఎలాంటి వ్యాధులు అయినా పసిగెట్టే విధంగా పరిశోధనలు చేస్తున్నారు. తాను చేసే ఈ పరిశోధనలు ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ రంగంలో విజయం సాధించి మెడికల్ రానాగానికి మరియు వైద్యులు సులువుగా చికిత్స చేసేందుకు దోహదపడాలని అందరు కోరుకుంటున్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన జావేద్ పై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఎంతోమంది సాధించిన ఘనత పట్ల ఆయనను అభినందిస్తున్నారు.





# 'కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** కాంగ్రెస్ అబ్దుల్లాపూర్ మెట్ మండల ఎస్టీ సెల్ చైర్మన్ గా రామావత్ మోంగ్యా నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని మోంగ్యా నాయక్ అందుకున్నారు. ఈ సందర్భంగా మోంగ్యా నాయక్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ను బలోపేతం చేయడమే తన లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మల్ రెడ్డి రంగారెడ్డిని గెలిపించేందుకు కార్యకర్తలను సన్నద్ధం చేస్తామన్నారు. తనకు తనపై నమ్మకంతో పార్టీ పదవి అప్పగించిన పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జానారెడ్డి ,మల్రెడ్డి రాంరెడ్డి, డా. బెల్లయ్య నాయక్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అబ్దుల్లాపూర్మెట్ ఎస్టీ సెల్ చైర్మన్ కావడానికి సహకరించిన పెద్దలు మల్రెడ్డి రంగారెడ్డికి హృదయ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజల్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికే ఐలయ్య, నాయకులు గోపాల్ రెడ్డి, మంగ్లా నాయక్, తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభాకర్, రమావత్ భాషా, డాక్టర్ రాగ్యా నాయక్ శ్రీశైలం, సబావత్ దేశ్యా నాయక్, సబావత్ దస్రు నాయక్, మునవత్ రాజు నాయక్ మాజీ వార్డు సభ్యుడు సబావత్ శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు..



# అకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన

**శేరిలింగంపల్లివిశాల భారతి:** మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారులు కుమారి సమీక్ష, కుమారి పూజా లు కలిసి పుష్పాంజలి,అర్ధనారీశ్వర కృతి,జనని నినువిన కృతి , తిల్లానా అంశాలను ప్రదర్శించారు.సత్య కీర్తి నృత్యధామం గురువు దొడ్డ బాలాజీ శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూషిక వాహనం, బ్రహ్మాంజలి, తరంగం,భామకలాపం, లింగాష్టకం,దశావతారం,భో శంభో రామాయణం, త్యాగరాయ కృతి,శివాష్టకం, అన్నమయ క్రతువులు, బృందావన తిల్లానా,కొలువై ఉన్నదే మొదలైన అంశాలను కళాకారులు కీర్తన, సంజన, సత్య, హంసిని , అర్ధిక సాయి, తన్వికా,సమికా,అంజన. ఆధ్య, హేమాన్షి, తనీషా లు ప్రదర్శించిన కళారూపాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.





# గీతంలో కాళోజీకి ఘన నివాళి



**పటాన్చెరువిశాలభారతి:** కాళోజీ నారాయణరావు 109వ జయంతిని శనివారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో నిర్వహించారు. కవిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ప్రజా కవిగా పేరొందిన పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం విదితమే. గీతం నెలకొల్పిన కాళోజీ నారాయణరావు విగ్రహానికి గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ పుష్పాలతో ఘన నివాళులు అర్పించారు. కాళోజీ సగటు మానవుల సంక్షేమం కోసం తన జీవితాంతం కృషి చేశారంటూ, ఆయన మానవీయ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పలువురు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ఘనంగా దుర్గమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :** అమీన్ పూర్ మండల పరిధిలోని పటేల్ గూడ గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ తల్లి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నితీశా శ్రీకాంత్, సీనియర్ నాయకులు తులసి రెడ్డి, రాజు, గోవింద్, పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
06
ఆదివారం,
10 సెప్టెంబర్ 2023
హైదరాబాద్


# మరమత్తు పనులను సకాలంలో పూర్తి చేయాలి

- పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- -ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు వద్ద చేపట్టిన చెరువు కట్ట మరమత్తులను,చెరువు గండి పూడ్చే పనులు,అలుగు స్థితిగతులను శనివారం ఇరిగేషన్ అధికారులతో కలిసి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా పటేల్ చెరువు కట్టకు గండి పడడంతో దాన్ని పూడ్చి,కట్ట యథాస్థితికి తీసుకురావడం జరిగినదన్నారు.కట్ట మరమ్మత్తుల పనులు వేగవంతం చేయాలని,కట్టను పతిష్టపర్చాలని,మళ్ళీ పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చెరువు కట్టను మరింత పటిష్టపరిచేలా అన్ని రకాల చర్యలు తీసుకోని,పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని,వర్షాకాలం నేపథ్యంలో అధికారులందరు అప్రమాత్రంగా ఉండలని ఆదేశించారు.నాలలకు రక్షణ చర్యలలో భాగంగా ఫెన్సింగ్ వేయాలని,రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, నాల ముంపు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,తగు జాగ్రత్తలు తీసుకోవాలని,అధికారులకు సూచించారు.అదేవిదంగా వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని,పెండింగ్ పనులలో ఎటువంటి జాప్యం లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలనీ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ నళిని,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, హరి,తదితరులు పాల్గొనడం జరిగింది.



శాసనసభ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గం నుండి బిజెపి పార్టీ తరపున పోటీ చేసేందుకు తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరుతూ బీజేవైఎం మహంకాళి జిల్లా అధ్యక్షులు మద్దూరు శివాజీ బిజెపి స్టేట్ కార్యాలయంలో శనివారం దరఖాస్తు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముషీరాబాద్, కంటోన్మెంట్ రెండు నియోజకవర్గాల్లో ఎక్కడైనా బిజెపి పార్టీ అవకాశం కల్పిస్తే పోటీ చేస్తానని చెప్పారు.

# ఘనంగా ప్రజాకవి,కాళోజీ జయంతి

**చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన గాంధీ**




**శేరిలింగంపల్లివిశాల భారతి:** ప్రజా కవి,స్వాతంత్ర సమరయోధుడు, కాలేజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్యలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాళోజి నారాయణ రావు గొప్ప ప్రజా కవి,తెలంగాణ వాది అని అన్నారు. కాళోజీ 20 ఏళ్లకే దేశం కోసం జైలు వెళ్ళడానికి కూడా వెనుకాడలేదని,ఆయన రచనలు మానవాళికి స్ఫూర్తినిస్తాయన్నారు.

వారి జ్ఞాపకార్థం,తెలంగాణ కోసం అయన పడిన తపనను గుర్తించి సీఎం కెసిఆర్ కాళోజీ జయంతిని తెలంగాణరాష్ట్ర బాషా దినోత్సవంగా ప్రకటించడం జరిగినదన్నారు. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.పుట్టుక నీది,చావు నీది బ్రతుకంతా దేశానిది అని కాళోజి చెప్పినట్టుగానే తన దేహాన్ని మరణం తర్వాత కాకతీయ మెడికల్ కాళశాలకు అప్పగించారని,తెలంగాణ భాషను,నుడికారాన్ని అతిగా ప్రేమించి తన భాషే తెలంగాణ భాష అని నిక్కచ్చిగా చెప్పిన భాషాభిమాని, గొప్ప మానవతామూర్తి అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైనదని,ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ప్రైవేట్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు,చాంద్ పాషా, రజినీకాంత్, ప్రభాకర్,శ్రీహరి, రాము,పద్మ, ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దండుగుల రామకృష్ణ, మీడియా విభాగం అధ్యక్షులు ఎర్ర యాకయ్య రాష్ట్రసోషల్ మీడియా ఇంచార్జ్ మోహన్ నాయక్, రాష్ట్ర నాయకులు ఆనంద్ కుమార్ గుప్తా,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ , లింగంపల్లి మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లెల జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



# మల్లికా రెడ్డి స్వగృహ ఫుడ్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లివిశాల భారతి:** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదినగూడాలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్లికా రెడ్డి స్వగృహ ఫుడ్స్ ను శనివారం ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కస్టమర్ల అభిరుచి తగ్గట్టు,నాణ్యత ప్రమాణాలు పాటించి వారి అభిమానాన్ని చూరగొనాలని ఈ సందర్భంగా గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,హఫీజ్ పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వాలా హరీష్‌రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, లక్ష్మారెడ్డి, బాబు మోహన్ మల్లేష్, జనార్ధన్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ప్రధాన పార్టీలు గంగపుత్రులకు టికెట్లు కేటాయించాలి

**గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్.**



**ముషీరాబాద్,విశాల భారతి:** గంగపుత్రులం రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ అన్నారు. అందుకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు గంగపుత్రులకు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సాయంత్రం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గంగపుత్ర చైతన్య సమితి ఆధ్వర్యంలో గంగపుత్ర రాజకీయ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శంకర్ మాట్లాడుతూ గంగపుత్రుల జనాభా దాదాపుగా 40 లక్షల వరకు ఉంటుందని జనాభా దామాషా ప్రకారం రావలసిన రాజకీయ వాటా కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా బలంగా లేమని కొన్ని సామాజిక వర్గాలు పార్టీలు గంగపుత్రులకు అన్యాయం చేస్తున్నాయన్నారు. గంగపుత్రులం ఏకమై మిగతా బీసీ కులాల సహకారంతో ఎన్నికల్లో పోటీ చేసి మా సత్త చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కైరం కొండ నర్సింగ్, సాయికుమార్, మద్దెర్ల శ్యాంసుందర్, ముఠా జైసింహ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మంత్రి మల్లారెడ్డి పుట్టినరోజు వేడుకలు

**మేడిపల్లి,విశాల భారతి:** రాష్ట్ర కార్మిక శాఖమంత్రి చామకూర మల్లారెడ్డి పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా శనివారం ఆర్ యూనివర్సిటీ అగ్రికల్చర్ కాలేజీలో నిర్వహించిన త్రైలోక్య మోహన చండీ హోమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఆనంతరం మంత్రికి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, దొంతిరి హరి శంకర్ రెడ్డి. కౌడే పోచయ్య. ఈశ్వర్ రెడ్డి. భూక్య సుమన్ .కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.